డాక్టర్ చవ్వా వెంకటరెడ్డి. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగులో ఎం.ఏ, పిహెచ్.డి., కాకతీయ విశ్వవిద్యాలయం నుండి బి.ఈడి., పూర్తి చేశారు. పలు విశ్వవిద్యాలయాలలో జరిగిన అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో పాల్గొని నలభైకిపైగా పత్రాలు సమర్పించారు. ప్రముఖ పత్రికలలో వీరి పరిశోధనా వ్యాసాలు, రచనలు ప్రచురించబడ్డాయి. రెండు దశాబ్దాలకు పైగా  బోధనా రంగంలో తెలుగు ఉపన్యాసకులుగా పనిచేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ విభాగంలో తెలుగు సాహిత్య పరిశోధక విద్యార్థులకు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్నారు. వీరి పర్యవేక్షణలో ఇప్పటికే తొమ్మిది మంది పరిశోధక విద్యార్థులు డాక్టరేట్ పట్టా పొందారు. వీరి వ్యాసాలు ప్రజ్ఞా మీడియా,  కందెన పబ్లికేషన్స్ పక్షాన పుస్తకాలుగా ప్రచురితమయ్యాయి. తెలంగాణను జాగృతం చేస్తూ, భావజాల వ్యాప్తి కోసం ''కందెన'' అనే మాస పత్రిక ను ఆరంభించి, ఉద్యమ స్వరాలకు స్థానం కల్పించారు.

వీరి సేవలకు గాను  పలు సంస్థల నుండి అవార్డులు, సత్కారాలు అందుకున్నారు. హృదయ భారతి సాహిత్య సాంస్కృతిక వేదిక హైదరాబాద్ వారి నుండి ''ప్రతిభా సత్కారం''  పొందారు. మానస ఆర్ట్స్ థియేటర్ హైదరాబాద్ వారి నుండి ''ఉగాది ప్రతిభా పురస్కారం'' తెలంగాణ ఆర్ట్స్ కల్చరల్ & మయూరి ఆర్ట్స్ వారి ''ప్రౌడ్ ఆఫ్ ఐకాన్ అవార్డ్'' అందుకున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా "ఉత్తమ ప్రిన్స్ పాల్'' గా ప్రశంసా పత్రం తో  గౌరవించబడినారు.